ప్రకాశం జిల్లా తేది:25.03.2025

**సైబర్ నేరాల ఛేధనకు ప్రత్యేక సైబర్ శిక్షణ కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయి:అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) కె.నాగేశ్వరరావు గారు**

**ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకుని సైబర్ నేరాలు అడ్డుకట్ట వేసేలా ప్రణాళిక**

ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ.ఆర్ దామోదర్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వర్తించే పోలీస్ సిబ్బంది సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించుకుని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని లక్ష్యంగా మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ స్టేషన్ నుండి కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న పోలీసు సిబ్బందికి సైబర్ నేరాలు, సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ను దుర్వినియోగం చేస్తూ మోసాలకు పాల్పడే వారిని గుర్తించి శిక్షించేందుకు వీలుగా శిక్షణా కార్యక్రమం ప్రారంభించారు.

ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ కె.నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ నిత్య విద్యార్థిగా ఉంటూ ఎప్పటికప్పుడు సమాజంలో జరిగే మోసాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. సైబర్ నేరాలపై సోషల్ మీడియా సెల్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ మరియు ఐటి కోర్ సిబ్బంది అందించే శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. ప్రస్తుత సమాజంలో ప్రజలు ఎక్కువగా సైబర్ నేరాల బారిన పడుతున్న నేపథ్యంలో సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందించుకోవాలన్నారు. ఓ.టి.పి నేరాలు, ఆన్ లైన్ మోసాలు, ఓ.టి.పి లేకుండా చేసే మోసాలు, ఉద్యోగాల పేరిట ఎర వేసి ప్రజలను మోసం చేసే వారిని, ఇతర సైబర్ మోసాలకు పాల్పడే నేరగాళ్ళను సాక్ష్యాధారాలతో కఠిన శిక్షలు పడేలా చూడాలన్నారు. పిటిషన్ మేనేజ్మెంట్, ఎఫ్.ఐ.ఆర్ మేనేజ్మెంట్, స్టేషన్ మేనేజ్మెంట్, ఈ కోర్ట్ లు, క్రిమినల్ ఇంటెలిజెన్స్ సిస్టం తదితర అంశాల్లో మెళకువలు నేర్పిస్తారన్నారు. CCTNS లో ఎఫ్.ఐ.ఆర్ మొదలు ముద్దాయిలకు శిక్షపడే అంతా వరకు సంధించిన డాక్యుమెంట్స్ అప్లోడ్ ఏ విధంగా చేయాలో శిక్షణలో నేర్పిస్తారన్నారు. సైబర్ మోసాలకు గురైన వారికి 1930 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఫిర్యాదు చేయడంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. భౌతిక పోలీసింగ్ తో పాటు డిజిటల్ పోలీసింగ్ పై అవగాహన కలిగి ఉండాలని, సి.సి.టి.ఎన్.ఎస్, ఈ-కాప్స్ పై పట్టు సాధించాలన్నారు.

ఈ శిక్షణలో కంభం సీఐ మల్లికార్జున రావు, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, కొండేపి సీఐ సోమశేఖర్, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.







PRAKASAM POLICE
COURSE ON
CYBER CRIME
A.R. DAMODHAR, IPS.


COURSE ON
CYBER CRIME
INVESTIGATION